## ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి

• ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు వినతిపత్రం అందజేస్తున్న మహిళ

దుండిగల్, నవంబర్ 20 : ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజును సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు, బీఆర్ఎస్ కార్యకర్తలు, వివిధ సంక్షేమ సంఘాల ప్రతినిధులు శంభీపూర్‌లోని ఆయన కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలువురు వినతిపత్రాలు అందజేసి, తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు.

## కార్తిక శోభ.. భక్తులతో పోటెత్తిన శైవక్షేత్రాలు



శివాహిల్స్ ఉమామహేశ్వర ఆలయంలో శతఘటాభిషేకం నిర్వహిస్తున్న ఆలయధర్మకర్త మదన్‌గౌడ్ దంపతులు, అర్చకులు

దుండిగల్, నవంబర్ 20 : శివుడికి అత్యంత ఇష్టమైన పవిత్ర కార్తిక మాసం తొలి సోమవారం కావడంతో శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. ఉదయం నుండే భక్తులు ఆలయాలను సందర్శించి ప్రత్యేపూజలు, అభిషేకాలు నిర్వహించారు. గాజులరామారం సర్కిల్, సూరారం డివిజన్ పరిధి, శివాలయనగర్, శివాహిల్స్‌లోని ఉమామహేశ్వర ఆలయంలో ఆలయ ధర్మకర్త, బీఆర్ఎస్‌కేవీ రాష్ట్ర నాయకుడు ముద్దాపురం మదన్‌గౌడ్ అధ్వర్యంలో ప్రత్యేకపూజలు చేశారు. మదన్‌గౌడ్ దంపతులు స్వామివారికి శతఘటాభిషేకం నిర్వహించారు. నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి మల్లన్నగుడి(మల్లికార్జునస్వామి) ఆలయంలో పూజలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ నిజాంపేట్ అధ్యక్షుడు వాకలపూడి రంగరాయ ప్రసాద్ స్వామివారిని దర్శించుకుని శివలింగానికి అభిషేకాలు చేశారు.

## మెరుగైన ఆరోగ్యానికి యోగా అవసరం



జూబ్లీహిల్స్, నవంబర్ 20 : ఆరోగ్యంగా ఉండేందుకు యోగా అవసరమని.. ప్రతిరోజూ యోగా సాధనతో శారీరకంగా, మానసికంగా చురుకుగా ఉంటామని యోగా నిపుణులు రాజేశ్వరి పేర్కొన్నారు. సోమవారం రఘురామ్ గ్రూప్ ఆధ్వర్యంలో బాలానగర్ ఏ2ఏ హోమ్‌ల్యాండ్‌లో యోగా నిపుణులు రజినీతో కలిసి ఆమె యోగాపై అవగాహన కల్పించారు. మనిషికి సంపూర్ణ ఆరోగ్యానికి పరిశుభ్రమైన వాతావరణం, పచ్చదనం, స్వచ్ఛమైన గాలి అవసరమని అన్నారు. తదనుగుణంగా హోమ్‌ల్యాండ్ ప్రాజెక్ట్ ఏఏ2ఏ 3 బీహెచ్‌కే గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్లు ల్యాండ్ స్కేపింగ్, 7 చక్రాల థీమ్ చుట్టూ తోటలు విస్తరించి ఉన్నాయన్నారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

కుత్బుల్లాపూర్,నవంబర్20 : కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ క్రిష్ణా జిల్లాకు చెందిన వరిగింజ శివ శంకర్(30) కొన్నెళ్ల కిందట భార్యతో కలిసి బతుకుదెరువు కోసం నగరానికి వలస వచ్చాడు. కుత్బుల్లాపూర్ బాపునగర్‌లో ఉంటూ ప్రైవేట్ జాబ్ చేసుకుంటూ భార్యను పోషిస్తున్నాడు. ఈ క్రమంలో భార్యభర్తల మధ్య తగాదాలు జరగడంతో ఇటీవల భార్య పుట్టింటికి వెళ్లింది. దాంతో ఇంట్లో ఒంటరిగా ఉన్న శివశంకర్ సోమవారం ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అభివృద్ధిని చూసి ఆదరించండి..

• కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ • దుండిగల్ మున్సిపాలిటీలో విస్తృత ప్రచారం



దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు



బీఆర్ఎస్‌లో చేరిన మహిళలకు గులాబీ కండువా కప్పుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ వివేకానంద్

దుండిగల్, నవంబర్ 20 : బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని చూసి.. ఆదరించాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రజలను కోరారు. సోమవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో 11, 12 వార్డుల్లోని ఇందిరమ్మ కాలనీ, 13వ వార్డులో వినాయకనగర్ కాలనీ, 14వ వార్డులో ఉదయగిరి కాలనీ, ఎస్సీ, అయోధ్యవిల్లాస్‌లో ఆయన గడపగడపకు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, వైస్ చైర్మన్ తుడుం పద్మారావు, సుజాతవెంకటేశ్, నవనీత మల్లేశ్, ఎలిగ సత్యనారాయణ, భరత్, సీనియర్ నాయకులు కొమురయ్యయాదవ్, శ్రీనివాస్, పద్మారావు, క్రిష్ణయాదవ్, యూత్ అధ్యక్షుడు క్రిష్ణయాదవ్ పాల్గొన్నారు.

*నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి పార్టీ ప్రధాన కార్యాలయం నుంచి మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి కేపీ వివేకానంద్‌కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.

### విద్యాధికుడు కేపీ వివేకానంద్‌ను మూడోసారి గెలిపించుకుందాం..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, విద్యాధికుడు, వివేకవంతుడైన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను ముచ్చటగా మూడోసారి గెలిపించుకుందామని పలువురు బీఆర్ఎస్ నేతలు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ వివేకానంద్‌కు మద్దతుగా నిజాంపేట్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలతో పాటు గాజులరామారం,కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల పరిధిలో స్థానిక ప్రజాప్రతినిధులు, నేతలు సోమవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడిచిన తొమ్మిదిన్నర ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమపథకాలను ఓటర్లకు వివరిస్తూ వివేకానంద్‌ను గెలిపించాలని ఇంటింటికీ తిరిగి అభ్యర్థించారు. విపక్ష పార్టీలు అలవిగాని హామీలను నమ్మి మోసపోవద్దన్నారు. 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు.



నిజాంపేట్‌లో విస్తృతంగా ప్రచారం చేస్తున్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలు

### వృద్ధులకు పాదాభివందనం చేసి ఓటు అభ్యర్థించిన డిప్యూటీ మేయర్ దంపతులు

నిజాంపేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధన్‌రాజు యాదవ్, 7వ డివిజన్ కార్పొరేటర్ ప్రణయధన్‌రాజు సోమవారం డివిజన్ పరిధిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్(వృద్ధులు)ను కలిసి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని పాదాభివందనం చేశారు. ఈనెల 30న జరిగే పోలింగ్‌లో కారుగుర్తుకు ఓటువేసి వివేకానంద్‌ను గెలిపించాలని కోరారు.



నిజాంపేట్ రాజీవ్‌గృహకల్ప, సైదప్ప కాలనీలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# కేపీ వివేకానంద్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు

జీడిమెట్ల, నవంబర్ 20 : సూరారం పారిశ్రామికవాడలో మౌలిక వసతుల కల్పనకు విశేష కృషి చేసిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు మద్దతు తెలుపుతూ వీబీకే ఇండస్ట్రియల్ అసోసియేషన్ సభ్యులు సోమవారం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, అసోసియేషన్ చైర్మన్ వారాల వినోద్, వైస్ చైర్మన్ రఘునాథ్, అధ్యక్షుడు వారాల మహేశ్, ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, కోశాధికారి శ్రీనాథ్ గుప్త, నాయకులు సిద్ధిఖ్, ఎంఎస్ వాసు, శ్రీనివాస్‌రెడ్డి, విజయ్, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

*ఉమ్మడి రంగారెడ్డి జిల్లా టైలరింగ్ వర్కర్స్ యూనియన్ సలహదారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎంఎస్ వాసు ఆధ్వర్యంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా టైలరింగ్ కార్మికుల యూనియన్ సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో టైలరింగ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సాంబ శివరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి టీ.శ్రీనివాస్, కోశాధికారి షంషీర్‌బాషా, సభ్యులు శివకుమార్, ప్రసాద్, సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీనారాయణ, వెంకటరత్నం, అనోక్, మారుతినాయుడు, కిరణ్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

* కుత్బుల్లాపూర్ డివిజన్ సిల్వర్ స్ప్రింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో సిల్వర్ స్ప్రింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేందర్, ఉపాధ్యక్షులు లాల్ చందు విశ్వకర్మ, రాకేశ్, పద్మనాభ రావు తదితరులు పాల్గొన్నారు.






బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు తీర్మానపత్రాలు అందజేస్తున్న సూరారం ఇండస్ట్రియల్ అసోసియేషన్ సభ్యులు, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా టైలరింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు

### బీఆర్ఎస్‌లో చేరికలు

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఎస్పీ ఇన్‌చార్జి సీవీ రత్నంతో పాటు వంద మంది ఆ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్ నాయకులు ఎంఎస్ వాసు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో వెంకటరత్నం, మారుతినాయుడు, మణికుమార్, కిరణ్‌పాల్, రాఘవేంద్రచారి పాల్గొన్నారు.

* సూరారం డివిజన్ పరిధి న్యూ షాపూర్‌నగర్‌లో కాపు సంఘం ఆధ్వర్యంలో వంశీ, అతడి అనుచరులు 1000 మంది ఎమ్మెల్యే వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ సూరారం డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్,నాయకులు సిద్ధిఖ్, అమీర్‌ఖాన్, మధుమోహన్, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

* గాజులరామారం డివిజన్ వినాస్ ఎన్‌క్లేవ్‌లో సదాశివరెడ్డి ఆధ్వర్యంలో 50 మంది ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కస్తూరి బాల్‌రాజు, కమలాకర్, నవాబ్, తెలంగాణ సాయి, చిన్న చౌదరి, సురేశ్, శ్రీనివాస్ రావు, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



జగద్గిరిగుట్ట డివిజన్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్,తదితరులు –దుండిగల్